# Badminton Team Selected for All India Inter University Tournament

తేది:25.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయ బాల్‌బ్యాడ్మింటన్ (పురుషుల) జట్టు 10 మంది క్రీడాకారులతో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననున్నారు. మంగళూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగే పోటీల్లో ద్రావిడ విశ్వవిద్యాలయ జట్టు వివిధ జట్లతో తలపడనుంది. శుక్రవారం వర్సిటీ జట్టుకు ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వర్సిటీ తరపున అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, వర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ అడ్వైజర్ అండ్ సెక్రటరీ ఆచార్య ఎస్.కరీముల్లా, స్పోర్ట్స్ ఇన్‌స్ట్రక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

